## 18న రేగొండ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

### హాజరు కావాలంటూ ఎంపీటీసీలకు నోటీసులు

రేగొండ, డిసెంబర్1: రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మిపై ఈనెల 18న అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు, హాజరు కావాలని ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో సురేందర్‌గౌడ్ తెలిపారు. ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి ఇటీవల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరింది. దీంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది ఎంపీటీసీలు ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నవంబర్ 20న భూపాలపల్లి ఆర్డీవో రమాదేవికి అందజేశారు. ఈ క్రమంలో ఈనెల 18న ఎంపీపీపై తీర్మానం పెట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో వెల్లడించారు.

## డీసీఎం ఢీకొని ఒకరికి గాయాలు

వెంకటాపూర్, డిసెంబర్1: మండలంలోని జవహర్ నగర్‌లో ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా డీసీఎం ఢీకొట్టింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుర్రం సంజీవ్ శుక్రవారం తన గేదెలను ఇంటికి తీసుకురావడానికి రోడ్డు దాటుతుండగా ములుగు నుంచి పస్రా వైపు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. దీంతో కాలు విరగడంతో పాటు, తలకు, భజానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో సిబ్బంది ములుగు ఏరియా దవాఖానకు తరలించారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి



గాయాల పాలైన రాజ్‌కుమార్

చిట్యాల, డిసెంబర్1: చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన మండలంలోని ముచినిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జంగిలి రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కంచు రాజ్‌కుమార్(27) గతేడాది మిరప పంటను సాగు చేశాడు. పంటకు తెగులు సోకడంతో పెట్టుబడి రాదని దిగులు చెందేవాడు. అప్పు ఎలా తీర్చాలని మనస్తాపం చెంది గత నెల 18న పంట చేను వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి తల్లి రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య సరిత, కుమారుడు, కూతురు ఉన్నారు.



భూపాలపల్లిలో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు(ఫైల్)

# భూపాలపల్లి@82%

- నియోజకవర్గంలో పోలింగ్ శాతమిదీ..
- 56 సెంటర్లలో 90 శాతంపైనే..
- జిల్లా కేంద్రంలోని ఏడు సెంటర్లలో అతి తక్కువగా..
- పట్టణంలో 50 నుంచి 55 శాతమే..
- ఇది ఎవరికి అనుకూలిస్తుందోనని స్థానికుల్లో చర్చ
- గత ఎన్నికల కన్నా స్వలంగా తగ్గిన పోలింగ్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 1(నమస్తే తెలంగాణ): భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు అధిక సంఖ్యలో హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 2,73,633 మంది ఓటర్లు ఉండగా 2,24,432 (82.02శాతం)మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 82.13 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ ఎన్నికల్లో సైతం గత ఎన్నికల శాతానికి సమానంగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే గత ఎన్నికల్లో 2లక్షల30వేల మంది ఓటర్లు ఉండగా ఈ సారి ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య మరో 50 వేలు పెరిగింది. నియోజకవర్గంలో 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగగా 56 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఏడు పోలింగ్ కేంద్రాల్లో 50 శాతం లోపు, 225 పోలింగ్ కేంద్రాల్లో 80 శాతంకు పైగా పోలింగ్ నమోదైంది. కాగా అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే భూపాలపల్లి పట్టణంలో మాత్రం పోలింగ్ తక్కువ శాతం నమోదైంది. భూపాలపల్లి పట్టణంలో గత ఎన్నికల్లో 65శాతం పోలింగ్ నమోదు కాగా ఈ ఎన్నికల్లో 50 నుంచి 55 శాతం పోలింగ్ నమోదైంది. భూపాలపల్లి పట్టణంలో పోలింగ్ శాతం తగ్గడం ఎవరికి అనుకూలిస్తుందనే చర్చ మొదలైంది.

**56 కేంద్రాల్లో 90 శాతానికి పైనే..**

భూపాలపల్లి నియోజకవర్గంలోని 56 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైనే పోలింగ్ నమోదైంది. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాఘవరెడ్డిపేట, కర్కపల్లి, దుబ్యా ల, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, ద్వారకపేట, ఎంపేడు, జడల్‌పేట, బావుసింగ్‌పల్లి, టేకుమట్ల, గడ్డిగా నిపల్లి, పంబాపూర్, రాంపూర్, గొర్లవీడు, నైన్‌పాక, అందుకుతండా, శ్యామ్‌నగర్, గుడాడ్‌పల్లి, ఎల్లా రెడ్డిప ల్లి, మొట్లపల్లి, కొర్కిశాల, గూడెపల్లి, రామన్నగూడెం తండా, తిరుమలగిరి, మైలారం, తహరాపూర్, పత్తిపా క, నేరేడుపల్లి, ప్రగతిసింగారం, సాధనపల్లి, కా ట్రపల్లి, గాంధీనగర్, విజ్జయ్యపల్లి, రూపిరెడ్డిపల్లి, జగ్గ య్యపేట, మెట్టుపల్లి, వేములపల్లి, చింతలపల్లి, బంగ్ల పల్లి, రేపాక పల్లి, రేపాక, పోచంపల్లి, వెంకట్రావు పల్లి, బూర్నపల్లి, గిద్దెముత్తారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 90కిపైగా ఓటింగ్ శాతం నమోదైంది. అదే విధంగా 225 కేంద్రాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

***ఏడు కేంద్రాల్లో 50శాతం లోపే..***

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఏడు పోలింగ్ కేంద్రాల్లో అతి తక్కువ ఓటింగ్ శాతం నమోదైంది. కేవలం 50 శాతంలోపే ఓటింగ్ జరిగింది. భూపాలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని రెండు పోలింగ్ కేంద్రాలు, భూపాలపల్లిలోని సింగరేణి హైస్కూల్, భూపాలపల్లి మండల పరిషత్ పాఠశాలలో రెండు కేంద్రాలు, భూపాలపల్లిలోని పవిత్ర జూనియర్ కళాశాల, సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లోని పోలింగ్ కేంద్రాల్లో 50 శాతం పోలింగ్ నమోదైంది.

### భూపాలపల్లి నియోజకవర్గంలో మండలాల వారీగా పోలింగ్ శాతం

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 1(నమస్తే తెలంగాణ): భూపాలపల్లి మండలంలో మొత్తం 77,077 మంది ఓటర్లు ఉండగా 54,091 (70.18శాతం) ఓట్లు పోలయ్యాయి. చిట్యా లలో 30,329 ఓట్లకు 26,203(86.40 శాతం), గణపురంలో 31,909 ఓట్లకు 27,231 (85.34), మొగుళ్లపల్లిలో 29,854 ఓట్లకు 26,112(87.47), రేగొండలో 33,217 ఓట్లకు 9,161(87.79), గోరికొత్తపల్లిలో 33,459 ఓట్లకు 14,057 (87.46), శాయంపేటలో 33,459 ఓట్లకు 28,532 (85.27), టేకుమట్ల మండలంలో 21,715 ఓట్లకు 19,045 (87.70 శాతం) ఓట్లు పోలయ్యాయి.

# నిర్లక్ష్య డ్రైవింగ్‌కు నిండు ప్రాణం బలి

- బైక్ ఎక్కుతున్న మహిళను ఢీకొట్టిన కారు
- దవాఖానకు తరలిస్తుండగా మృతి
- న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించిన బంధువులు
- ఫాతిమా నగర్‌లో రాస్తారోకో
- 4గంటలకు పైగా ట్రాఫిక్ జామ్
- ఇబ్బందులు పడిన ప్రయాణికులు



ఫాతిమానగర్ బ్రిడ్జిపై ఎక్కడికక్కడే నిలిచిపోయిన వాహనాలు



కవిత(ఫైల్)

కాజీపేట, డిసెంబర్ 1 : కాజీపేట పట్టణం దర్గా రోడ్డులో కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళ మృతి చెందింది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫాతిమానగర్ శౌరీనగర్‌లో గేదె కవిత (39)–జోసఫ్‌రెడ్డి, ఇద్దరు ఆడ పిల్లలతో నివాసముంటున్నారు. కవిత నగరంలోని ప్రైవేట్ దవాఖానలో స్టాఫ్ నర్సుగా, జోసఫ్‌రెడ్డి సెయింట్ గాబ్రియల్ హైస్కూల్‌లో సోషల్ టీచర్‌గా పనిచేస్తారు. గురువారం సెయింట్ గాబ్రియల్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో కవిత–జోసఫ్‌రెడ్డి ఓటు వేశారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు పాఠశాల గేట్ ఎదుట తన భర్త బైక్ ఎక్కుతుండగా ఫాతిమానగర్ నుంచి దర్గా కాజీపేటకు అతి వేగంగా వెళ్తున్న కారు కవితను ఢీకొట్టి కొంతదూరం ఈడ్చుకుపోయింది. భర్త వెంటనే బైక్ దిగి తీవ్రగాయాల పాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్న కవితను 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించాడు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కుటుంబసభ్యులు కాజీపేట పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశారని సీఐ సార్ల రాజు తెలిపారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా కవితను ఢీకొట్టిన కారును గుర్తించామని చెప్పారు. కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారకుడైన దొడ్ల వంశీ భార్గవ్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. కాగా, వంశీ భార్గవ్ తండ్రి ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా విధులు నిర్వర్తించే దొడ్ల శరత్‌కుమార్ కుమారుడు కావడం వల్లే కాజీపేట పోలీసులు పట్టించుకోవడం లేదంటూ మృతురాలి బంధువులు, కుటుంబసభ్యులు శుక్రవారం కాజీపేట పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వంశీభార్గవ్‌పై కేసు నమోదు చేశామని, నిందితుడిపై చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పారు. దీంతో ఆందోళన విరమించిన వారు మళ్లీ ఫాతిమానగర్ బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. అటు నిట్ కళాశాల, వడ్డేపల్లి వంద ఫీట్ల రోడ్డు వరకు, ఇటు కాజీపేట చౌరస్తా వర కు బ్రిడ్జికి ఇరువైపులా దాదాపు రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జాం అయింది. దీంతో పోలీసులు మడికొండ నుంచి హనుమకొండ వైపునకు వెళ్తున్న వాహనాలను కడిపికొండ ఆర్వోబీ మీదుగా మళ్లించారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు నేతృత్వంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ సీఐలు సుజాత, సార్ల రాజు, మడికొండ సీఐ వేణు, ఎస్సైలు లలిత, దీప్తి, నర్సింహారావు, రాజేశ్, సిబ్బంది అక్కడికి చేరుకుని నాలుగు గంటలు కష్టపడి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ॥గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512.
NT-313035

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565